క్లుప్తంగా

రైతులు ఇబ్బంది పడకుండా చూడాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

పెన్‌పహాడ్ : రైతులు ఇబ్బంది పడకుండా కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలని కలెక్టర్ వెంకట్రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించి మాట్లాడారు. ఎగుమతి జరిగిన రైతుల బిల్లులను త్వరగా పెట్టాలని నిర్వాహకులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షరీఫుద్దీన్ తహశీల్దార్ శేషగిరిరావు, వ్యవసాయ అధికారి బి. కృష్ణసందీప్, ఆర్ఐ స్వప్న, ఏపీఎం అజయ్, ఏఈవో సంధ్య, సీసీ సైదులు పాల్గొన్నారు.

గంగదేవమ్మ జాతర

నాగారం : మండల పరిధిలోని పసునూర్ గ్రామంలో యాదవుల ఆరాధ్యదైవమైన గంగదేవమ్మ తల్లీ జాతరను బుధవారం రెండో రోజు ఘనంగా భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా యాదవ భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే యాదవ భక్తులు బేరిలు వాయిస్తూ, నృత్యాలు చేశారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ బానోతు సీలమ్మ సోమేశ్వర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మానాపురం గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై నిర్వహించిన కళాజాత కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, వెన్నెల నాగరాజు, ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, రాములు, పాక ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు

సూర్యాపేట రూరల్ : క్రీడాకారులు గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలని ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షంలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సీఎం కప్ క్రీడల ముగింపులో వారు పాల్గొని గెలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ శైలజ, వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్ నాయుడు, సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ చింత అలివేలు పాల్గొన్నారు.

నూతనకల్ : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన సీఎం కప్ మండల స్థాయి పోటీల్లో ప్రతిభకనబర్చిన క్రీడాకారులను ఎంపిక చేసినట్లు ఎంపీడీఓ ఇందిరా తెలిపారు. బుధవారం క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డిలు బహుమతులు అందజేశారు. ఖబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో మండల స్థాయి నుండి 91మంది క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. ఈ నెల 22, 23, 24తేదీల్లో సూర్యాపేటలో నిర్వహించే జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో ఎంపిక చేసిన క్రీడాకారులు పాల్గొంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, తహశీల్దార్ ఎండీ జమీరుద్దీన్, పీడీ హన్మంతరావు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించిన సీఎం కేసీఆర్ కప్ టోర్నమెంట్ మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారం ముగిసినట్లు ఎంఈఓ నకిరేకంటి రవి తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాలీబాల్ పురుషులు ప్రథమ గాజులమల్కాపురం, ద్వితీయ అన్నారం, కబడ్డీ పురుషులు ప్రథమ అనాజిపురం, ద్వితీయ అన్నారం, పరుగు పందెం పురుషులు ప్రథమ జి సాయి గాజులమల్కాపురం, ద్వితీయ శివ గాజులమల్కాపురం, తృతీయ నాగస్వామి అన్నారం, ఖోఖో పురుషులు ప్రథమ అనంతారం, ద్వితీయ అన్నారం క్రీడాకారులు పోటీల్లో గెలుపొందినట్లు ఆయన తెలిపారు.



నూతనకల్ : క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

తిరుమలగిరి (తుంగతుర్తి) : ముఖ్యమంత్రి క్రీడోత్సవాల్లో భాగంగా గెలుపొందిన క్రీడాకారులకు బుధవారం తొండ గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో బహుమతులను ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత అందజేశారు. కబడ్డీలో మొదటి బహుమతి మాలిపురం, ద్వితీయ బహుమతి తొండ , వాలిబాల్‌లో మొదటి బహుమతి చింతలకుంట తండా, ద్వితీయ బహుమతి తాటిపాముల, ఖోఖోలో మొదటి బహుమతి చింతలకుంట తండా, ద్వితీయ బహుమతి తాటిపాముల గ్రామాలు గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీఓ ఉమేష్‌చారి, మండల పంచాయతీ అధికారి మారయ్య, సర్పంచ్ రవి పాల్గొన్నారు.



తిరుమలగిరి : సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత



అర్వపల్లి : కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్‌ఎస్‌లో మూడు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు బుధవారంతో ముగిశాయి. ఖోఖో, వాలీబాల్, పరుగుపందెం పోటీలను నిర్వహించగా అందులో ప్రతిభ కనబర్చిన వారిని జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు ఎంపీడీఓ కతురోజు ఉమేశ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, పీడీ సోమయ్య, పీఈటీలు రవి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నూతనకల్ : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో బూత్‌స్థాయి కమిటీలను ఏర్పాటు కోసం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు పులుసు లింగమల్లయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్య, బత్తుల విద్యాసాగర్, బాణాల సత్యనారాయణరెడ్డి, బత్తుల విజయ్, రామసాని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : రానున్న ఎన్నికల్లో మూడోసారి అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్‌ఏ రజాక్ అన్నారు. బుధవారం మద్దిరాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బూత్ ఇన్‌చార్జ్‌ల నియామక కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బూత్ లెవల్ ఇన్‌చార్జ్‌లతో పాటు ప్రతి 100ఓట్లకు ఒక ఇన్‌చార్జ్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ తెలియజేసి బీఆర్‌ఎస్ పార్టీ గెలుపునకు సైనికుడిలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వడ్డాణం మధుసూదన్, ఉపసర్పంచ్ మల్యాల నర్సయ్య, వెంకట్‌రెడ్డి, భద్రారెడ్డి, ముత్తిలింగారెడ్డి, సోమిరెడ్డి, వీరారెడ్డి, దామోదర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శివారెడ్డి, భాస్కర్‌రెడ్డి, లింగారెడ్డి, లింగయ్య, బీఎస్ ముదిరాజ్, రాంమూర్తి, సోమలింగం, వల్లపు రమేష్, పాల్గొన్నారు.



నూతనకల్ : సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

మద్దిరాల : మండల పరిధిలోని చిన్ననెమిలా గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడున్న రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నాడు. ఆయన వెంట సాగర్, నాయకులు కిరణ్‌కుమార్, విక్రమ్, రమేశ్, వెంకన్న, శంకర్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

సూర్యాపేట రూరల్ : పట్టణ పరిధిలోని కేటీ అన్నారం రోడ్డులోని వీవీ ఎన్‌క్లేవ్ టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా గౌరవ అధ్యక్షుడు పగిడిమర్ల మల్లేష్, అధ్యక్షులు పసుపులేటి వేణు, ఉపాధ్యక్షులు ఆరె వేణుగోపాల్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ కన్నే శివయ్య, సహాయ కార్యదర్శి బొల్లెద్దు వెంకటేశ్వరరావు, కోశాధికారి నాగార్జున రెడ్డి, టౌన్‌షిప్ మహిళా ప్రతినిధి పూలన్, కార్యవర్గ సభ్యులు మహ్మద్ ఘని, రాంప్రసాద్, పవన్, వీరస్వామి, బైరెడ్డి వేమారెడ్డిలను ఎన్నుకున్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

మద్దిరాల : ఫర్టిలైజర్ షాపు యజమానులు నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, అంతే గాకుండా ఆ షాపులను సైతం సీజ్ చేస్తామని మండల వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్, ఎస్ఐ నర్సింగ్ వెంకన్న హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని రాజరాజేశ్వరీ, అన్నదాత, గణేష్ ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి మాట్లాడారు. నెలరోజుల్లో విత్తనాలను విత్తే సీజన్ కావడంతో షాపు యజమానులు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షాపు యజమానులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : విత్తన డీలర్లు నాణ్యమైన విత్తనాలను రైతులకు విక్రయించాలని మండల వ్యవసాయ అధికారిణి డి.దివ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఏపూరు గ్రామంలో వ్యవసాయ, పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో విత్తన దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తప్పనిసరిగా వచ్చే ప్రతి రైతుకు స్టాకు బోర్డు, ధరల పట్టిక కనపడేటట్లు ప్రదర్శించాలన్నారు. డీలర్ విక్రయించే ప్రతి సీడ్ కంపెనీ ఇన్వాయిస్‌లను తనిఖీ సమయంలో చూపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.దివ్య, మండల హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఆత్మకూరు (ఎస్) : ఏపూరులో రికార్డులు తనిఖీ చేస్తున్న దివ్య

నాగారం : రైతులకు నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ జి.ముత్తయ్య హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో పోలీస్, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో ఫర్టిలైజర్, ఫెర్టిసైడ్స్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. వానాకాలం సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఆయనతో పాటు ఏఈవోలు, రైతులు తదితరులు ఉన్నారు. ఆయనతోపాటు ఏఈఓ రమ్యతేజ, పోలీసు సిబ్బంది నాగరాజు, వెంకన్న, రైతులు ఉన్నారు.

డీసీసీ అధ్యక్షుడిగా వెంకన్న నియామకంపై హర్షం



తిరుమలగిరిలో చెవిటి వెంకన్నకు స్వీట్లు తినిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా చెవిటి వెంకన్న రెండోసారి నియమాకం అయిన సందర్భంగా తిరుమలగిరి కాంగ్రెస్ నాయకులు ఆయనను తుంగతుర్తిలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వై.నరేష్, ఎంపీటీసీ సభ్యుడు జమ్మిలాల్, సీనియర్ నాయకులు డానియల్, రమేష్, వంశీ, యాదగిరి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన చెవిటి వెంకన్న యాదవ్‌ను రెండోసారి డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయడం హర్షనీయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు అన్నారు. ఈ సందర్భంగా వెంకన్నను మద్దిరాల మండల కేంద్రంలో శాలువాతో సన్మానించారు. అనంతరం కేకట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తండు శ్రీనివాస్ యాదవ్, పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావు, వాసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కస్తూరి శ్రీనివాస్‌రెడ్డి, కొమ్ము వెంకన్న, తీకుల సుధాకర్ రెడ్డి, ఉపేందర్, అశోక్, కోడి కుమార్, పులిగిల్ల లింగన్న పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని వినతి

దురాజ్‌పల్లి (సూర్యాపేట) : జిల్లా కేంద్రంలోని వజ్ర టౌన్‌షిప్ పక్కన ఉన్న మూసీ కాల్వ రోడ్డు ను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ పాటి హేమంత్ కేశవ్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అక్కడ చేపడుతున్న నిర్మాణాన్ని వెంటనే తొలగించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలిగంటి వీరేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, పట్టణ అధ్యక్షుడు ఎండీ అబీద్, శివ పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు